GOVERNMENT OF TAMIL NADU

రెండవ తరగతి

STANDARD TWO

ద్వితీయాంతరం

TERM - II

తెలుగు వాచకం

TELUGU READER

Department of School Education

Untouchability is inhuman and a crime

Government of Tamil Nadu

First Edition - 2026

(Published under New Syllabus in Trimester Pattern)

Price : Rs.

A call can change your life (24×7 toll free helplines for children below 18 years)

If you are forced into Child Marriage or Child Labour, If you are Emotionally, Physically, Sexually Harassed or Abused,

If you feel unsafe dial CHILDLINE 1098 Night & Day

Caller details will be kept confidential

If you are feeling Threatened or being Abused or Harassed - Emotionally, Physically or Sexually, If you are feeling unsafe, If you need guidance for Examinations or Higher Education

Dial 14417

Caller details will be kept confidential

Content Creation

State Council of Educational Research and Training

© SCERT 2026

Printing & Publishing

Tamil Nadu Textbook and Educational Services Corporation

Foreword

The early years of childhood are a time of wonder-when curiosity is boundless, imagination is vivid, and every experience becomes a step in the journey of learning. These textbooks for Classes 1 to 3 have been developed to honour this spirit, creating a learning experience that is joyful, meaningful, and engaging.

Developed as part of the **Tamil Nadu State Education Policy-2025**, these books mark a significant step towards strengthening foundational education in the State. The vision and direction provided by the **Hon'ble Minister for School Education** have ensured that the policy's emphasis on child-centred, competency-based, and inclusive learning is meaningfully reflected in these materials.

The leadership of the **Additional Chief Secretary,** School Education has been instrumental in ensuring the integration of 21st-century skills and knowledge, and in shaping the textbooks into engaging story-driven learning experiences.

This is further reflected in a competency-based approach to curriculum and assessment that moves beyond rote learning to foster deep conceptual understanding and meaningful application. The integration of value education to build character, along with life skills, art and motor skill development, enables the holistic development of the child.

The members of the High-Level Curriculum Expert Committee, the Chairperson and the members of the Curriculum Development Committee, have provided constant guidance, shaping and refining these materials through their insights and expertise, alongside the contributions of educators and practitioners acknowledged elsewhere in this book.

At this foundational stage, learning must build strong foundations while supporting the overall development of the child. These textbooks bring together a carefully designed set of features that make learning active, engaging, and meaningful:

- Opportunities for speaking and listening, building confidence in expression
- Activities that strengthen logical thinking and conceptual understanding
- Integrated spaces for reading and writing practice within lessons
- Fine and gross motor skill development through drawing, colouring, tracing, and movement-based tasks
- Simple avenues for independent learning and self-reflection

The books also integrate values and life skills, helping children develop empathy, cooperation, responsibility and confidence.

Learning is guided by a competency-based approach that moves beyond memorisation towards understanding and application. Assessment is embedded within the learning process, making it continuous, meaningful and supportive.

These textbooks are learning companions that invite children to explore, think and express. They represent a shared commitment to enabling every child to learn with joy, grow with confidence, and build a strong foundation for the future-advancing a vision of **"Education reimagined, inclusive, equitable, and future-ready".**

DIRECTOR
State Council of Educational
Research and Training (SCERT)
Tamil Nadu

THE CONSTITUTION OF INDIA

PREAMBLE

WE, THE PEOPLE OF INDIA, having solemnly resolved to constitute India into a **SOVEREIGN SOCIALIST SECULAR DEMOCRATIC REPUBLIC** and to secure to all its citizens:

JUSTICE, social, economic and political;

LIBERTY of thought, expression, belief, faith and worship;

EQUALITY of status and of opportunity;

and to promote among them all

FRATERNITY assuring the dignity of the individual and the unity and integrity of the Nation;

IN OUR CONSTITUENT ASSEMBLY this twenty-sixth day of November, 1949, do **HEREBY ADOPT, ENACT AND GIVE TO OURSELVES THIS CONSTITUTION.**

జాతీయ గీతం

జన గణ మన అధినాయక జయహే
భారత భాగ్య విధాతా
పంజాబు సింధు గుజరాత మరాఠా
ద్రావిడ ఉత్కళ వంగ
వింధ్య హిమాచల యమునా గంగా
ఉచ్ఛల జలధి తరంగ
తవ శుభ నామే జాగే
తవ శుభ ఆశిష మాగే
గాహే తవ జయ గాథా
జనగణ మంగళ దాయక జయహే
భారత భాగ్య విధాతా
జయహే జయహే జయహే
జయ జయ జయ జయహే!

– రవీంద్రనాథ్ ఠాగూర్.

జాతీయ గీతం – భావం

ప్రజల హృదయాలను పరిపాలించే భారతదేశ భాగ్యవిధాత అయిన నీకు జయం కలుగుతుంది. నీ శుభనామం పంజాబు, సింధు, గుజరాత్, మహారాష్ట్ర, ద్రావిడ, ఉత్కళ, బంగాళ మొదలైన దేశప్రజల మనస్సులను ఉప్పొంగ చేస్తుంది. వింధ్య, హిమాలయ పర్వతాలలో ప్రతిధ్వనిస్తోంది. యమునా, గంగా నదుల ప్రవాహంలో లీనమైంది.

నీ ఆశీర్వాదం కోసం నిన్ను కీర్తిస్తూ గానం చేస్తున్నారు. భారతదేశ భాగ్య విధాత అయిన నీకు జయం కలుగుతుంది.

నీకు జయం కలుగుగాక! జయం కలుగుగాక! జయం కలుగుగాక!



తమిళ్ తాయ్ వాళ్తు

నీరారుం కడలుడుత్త నిలమడందై కెళిలొళుగుం
సీరారుం వదనమెన త్తిగళ్ భరత ఖండమిదిల్
తెక్కణముమ్ అదిర్సిరంద ద్రావిడనల్ తిరునాడుమ్
తక్కసిరు పిరైనుదలమ్ దరిత్తనరుమ్ తిలగముమే
అత్తిలగ వాసనైపోల్ అనైత్తులగమ్ ఇన్బముర
ఎత్తిసైయుమ్ పుగళ్మనక్క ఇరుంద పెరుం
తమిళణంగే! తమిళణంగే!
ఉన్ సీరిళమై త్తిరం వియందు
సెయల్ మరందు వాళ్త్తుదుమే
వాళ్త్తుదుమే! వాళ్త్తుదుమే!

– 'మనోన్మణియం' పె.సుందరనార్.



తమిళ్ తాయ్ వాళ్తు భావం

నీలాల కడలి మధ్య భరత ఖండమనే మహిళ ఉంది. ఆమె అతి సుందర వదన.
ఆ తల్లినొసట తీర్చిదిద్దిన కస్తూరి తిలకంలా ఉంది ద్రావిడనాడు.
ఆమె కమ్మని వలపు, తియ్యదనం, లేప్రాయం, ధీరత్వం తమిళ భాష.
అది సర్వదిశలావ్యాపించి ఉంది. అది నిత్యనూతనం, ప్రఖ్యాతం. ఆమెకు సర్వదా
విజయోస్తు! విజయోస్తు! విజయోస్తు!

కీ॥శే॥ ఆచార్య దేవెళ్ళ చిన్నికృష్ణయ్య



జాతీయ సమైక్యత

నా జాతి స్వాతంత్ర్యాన్ని, ఏకత్వాన్ని సంరక్షించడానికి, దృఢతరం చేయడానికి నన్ను నేను సమర్పించుకొంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. హింసా మార్గాన్ని ఎప్పుడూ నేను అవలంబించను.

మత, భాష, ప్రాంత సంబంధమైన ఇతర రాజకీయార్థిక అన్యాయాలకు సంబంధించిన అన్ని విభేదాలను, వివాదాలను శాంతియుతంగా, చట్ట సమ్మతమయిన పద్ధతుల ద్వారానే పరిష్కరించుకొంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను.

ప్రతిజ్ఞ



"భారతదేశం నా మాతృభూమి. భారతీయులందరు నా సహోదరులు. నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను. సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణం. దీనికి అర్హత పొందుటకై సర్వదా నేను కృషిచేస్తాను.

నా తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను, పెద్దలందరిని గౌరవిస్తాను. ప్రతివారితోను మర్యాదగా నడుచుకొంటాను. నా దేశంపట్ల, నా ప్రజలపట్ల సేవానిరతిని కలిగి ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను.

వారి శ్రేయోభివృద్ధులే నా ఆనందానికి మూలం."

– పైడిమర్రి వేంకట సుబ్బారావు.

మా తెలుగు తల్లి

మా తెలుగు తల్లికి మల్లెపూదండ
మా కన్న తల్లికి మంగళారతులు
కడుపులో బంగారు కనుచూపులో కరుణ
చిరునవ్వులో సిరులు దొరలించు మా తల్లి ॥ మా తెలుగు తల్లికి ॥

గలగలా గోదారి కదలిపోతుంటేను
బిరబిరా కృష్ణమ్మ పరుగులిడుతుంటేను
బంగారు పంటలే పండుతాయి
మురిపాల ముత్యాలు దొరలుతాయి ॥ మా తెలుగు తల్లికి ॥

అమరావతీ నగర అపురూప శిల్పాలు
త్యాగయ్య గొంతులో తారాడు నాదాలు
తిక్కయ్య కలములో తియ్యందనాలు
నిత్యమై, నిఖిలమై నిలిచి ఉండేదాక ॥ మా తెలుగు తల్లికి ॥

రుద్రమ్మ భుజశక్తి, మల్లమ్మ పతిభక్తి
తిమ్మరుసు ధీయుక్తి, కృష్ణరాయుని కీర్తి
మా చెవుల రింగుమని మారుమ్రోగేదాక
నీ ఆటలే ఆడుతాం – నీ పాటలే పాడుతాం
జై తెలుగు తల్లీ! జై తెలుగు తల్లీ! జై తెలుగు తల్లీ!

– శంకరంబాడి సుందరాచారి

ముందుమాట

> తెలుగువారి సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక తెలుగు భాష

పాఠ్యపుస్తక పరిచయం: తమిళనాడు రాష్ట్ర విద్యా విధానం 2025 ప్రకారం రూపొందించిన కొత్త తెలుగు పాఠ్య పుస్తకంలోని ముఖ్యాంశాలు.

లక్ష్యం: ప్రాథమిక అక్షరాస్యతను కేంద్రంగా చేసుకొని పిల్లలలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసి వారు సమాజంతో కలిసి జీవించేలా మార్గ నిర్దేశం చేయడం జరిగింది. పాఠ్యప్రణాళిక పిల్లల సహజ సిద్ధమైన జిజ్ఞాసను ప్రోత్సహించేలా చిత్రకథలు, గేయాలు, అభ్యాసాలు, భాషాక్రీడలతో ఈ పుస్తకం రూపొందించబడింది. పిల్లలు అంతకుముందు నేర్చుకున్న విషయాలను గుర్తు చేసుకోవడానికి వీలుగా రంగురంగుల చిత్రాలు, ప్రహేళికలతో ఆకర్షణీయంగా రూపొందించబడింది.

అభ్యసన విధానం: ప్రతి పాఠ్యాంశం ఆలోచనలను రేకెత్తించే ప్రశ్నలతో ప్రారంభమవుతుంది. ఆ ప్రశ్నలకు సమాధానాలను విద్యార్థులే స్వయంగా వెతికి తెలుసుకునే విధంగా రూపొందించబడింది. దీనివల్ల వినడం, మాట్లాడడం,చదవడం, రాయడం వంటి ప్రాథమిక భాషా నైపుణ్యాలు అలవడుతాయి.

నైపుణ్యాల అభివృద్ధి: అభ్యాసం చేద్దాం, సృజనాత్మక సమయం, మాట్లాడుదాం, రాద్దాం, నా వేదిక, నా మాట వంటి విభాగాలు విద్యార్థుల అభిప్రాయాలను వ్యక్తీకరించడానికి తోడ్పడతాయి.

పఠన నైపుణ్యాల అభివృద్ధి: వేగంగా చదవడం, స్పష్టంగా చదవడం, చదివి ఆలోచించడం, పోల్చి చూడటం, ఉన్నత స్థాయి ప్రశ్నలకు సమాధానాలు చెప్పడం వంటి విభాగాలు, (పాఠ్య సారాంశం – చదవండి – సమాధానం ఇవ్వండి) పిల్లలు స్వయంగా ఆసక్తితో వెతికి చదివేలా మార్గ నిర్దేశం చేస్తాయి.

రచనా నైపుణ్యాలు: చెప్పేది రాయడం (Dictation), చిత్రాన్ని చూసి రాయడం, అనుకరించి రాయడం, వంటి అభ్యాసాల ద్వారా పిల్లలలో రాయడం పట్ల ఆసక్తిని, నైపుణ్యాన్ని పెంపొందించేలా ఈ పుస్తకం రూపొందించబడింది. తరగతి గదిలో నెమ్మదిగా నేర్చుకునే పిల్లల కోసం ప్రతి పాఠం చివరలో నేనూ చదువుతాను, అనే ప్రత్యేక విభాగం ఉంది. ఇది వారిలో ఆత్మవిశ్వాసాన్ని, సృజనాత్మకతను పెంచుతుంది.

మూల్యాంకనం (Self Assessment): నేనే చేస్తాను, విని సమాధానం రాయండి వంటి విభాగాలు సులభమైన సగటు, ఉన్నత స్థాయి ఆలోచన ప్రశ్నలను కలిగి ఉంటాయి. ఇవి పిల్లలు తాము నేర్చుకున్న విషయాలను స్వయంగా పరీక్షించుకోవడానికి సహాయపడతాయి.

నైపుణ్యాల అభివృద్ధి: ప్రాథమిక తరగతి పిల్లలకు అవసరమైన చలన నైపుణ్యాలు, విలువలు, జీవిత నైపుణ్యాలు, కళా నైపుణ్యాలను కేవలం పాఠాల రూపంలోనే కాకుండా చిత్రాలు, అభ్యాసాల ద్వారా కూడా అందించడం జరిగింది.

21వ శతాబ్ద నైపుణ్యాలు: అక్షరాస్యత, సృజనాత్మకత, పర్యావరణ అవగాహన, సమిష్టిగా పనిచేయడం, సమస్య పరిష్కారం, సంభాషణానైపుణ్యం వంటి ముఖ్యమైన నైపుణ్యాలను రంగురంగుల చిత్రాలతో నేపథ్యానికి అనుగుణంగా వివరించబడ్డాయి.

బోధన వ్యూహాలు: పిల్లలు వ్యక్తిగతంగా, జంటగా లేదా బృందాలుగా ఉపాధ్యాయుని పర్యవేక్షణలో కృత్యాలు చేయడానికి అవసరమైన వివరణలు ఇవ్వబడ్డాయి.

లక్ష్యం: వినడం, మాట్లాడడం, చదవడం, రాయడం అనే ప్రాథమిక నైపుణ్యాలను దాటి పిల్లలను స్వతంత్రంగా ఆలోచించేలా, భాషను ఒక ఆయుధంగా మలచుకొనేలా చేయడమే ఈ పుస్తక ప్రధాన ఉద్దేశం.

ఉపాధ్యాయులకు విన్నపం: ఉపాధ్యాయులైన మీరు పాఠ్యపుస్తకాన్ని పిల్లలు పూర్తిస్థాయిలో ఉపయోగించుకుని సరైన అభ్యాస ఫలితాలను పొందేలా మార్గ నిర్దేశం చేయండి.

విషయ సూచిక

అధ్యాయం	పాఠ్యాంశం	పుట సంఖ్య
1	1. కలుగులోన ఎలుక పిల్ల	1
	2. దిక్కులు	12
2	3. నాన్నా పులి!	26
	4. కొంగ -ఎంద్రకాయ	35



అధ్యాయం
1

1. కలుగులోన ఎలుక పిల్ల

కలుగులోన ఎలుక పిల్ల
కాలువలో దూకెనంట
చినుకు నేల రాలగానే
చీకు చింత పోయెనంట
గున్నమావి కొమ్మమీద
గూటిలోన కోయిలంట
తెలుగులోని కమ్మదనం
తేనెలాగ తీయనంట
పైరు పంటలు పండించే
రైతులే రాజులంట
మొసలితోటి చెలిమి చేసి
మోసపోయిన కోతియంట
నౌకా ప్రయాణం
సౌందర్యాల స్వర్గమంట
హంసలాగా మంచి చెడులు తెలుసుకో
ఉషఃకాల సమయంలో మేలుకో
చక్కగా చదువులన్నీ చదువుకో



చిత్రాన్ని గీసి రంగులు వేయండి



మొదటి అక్షరాన్ని మార్చి కొత్త పదాన్ని రాయండి

వరం	పిలక	వంకాయ
ఆకలి	పులి	పది
వేగం	అందె	చిలక

చిత్రానికి తగిన పదాన్ని జతపరచండి.



కాకరకాయ



చేప



మునగకాయ



కిటికి



చెట్టు



గూడు



రైలు



వేరు



తోటమాలి



మందారం



పౌర్ణమి



మొసలి

ఒత్తులు

అక్కకు చెక్కకు ఏ ఒత్తు?

అక్కకు చెక్కకు క-్క ఒత్తు

మొగ్గకు దగ్గకు ఏ ఒత్తు?

మొగ్గకు దగ్గకు గ-్గ ఒత్తు.

పచ్చకు లచ్చికి ఏ ఒత్తు?

పచ్చకు లచ్చికి చ-్చ ఒత్తు.

బుజ్జకి బొజ్జకు ఏ ఒత్తు?

బుజ్జికి బొజ్జకు జ-్జ ఒత్తు.

తట్టకు బుట్టకు ఏ ఒత్తు?

తట్టకు బుట్టకు ట-్ట ఒత్తు.

బిడ్డకు గుడ్డకు ఏ ఒత్తు?

బిడ్డకు గుడ్డకు డ-్డ ఒత్తు.

అత్తకు నత్తకు ఏ ఒత్తు?

అత్తకు నత్తకు త -్త ఒత్తు.

ముద్దుకు ఎద్దుకు ఏ ఒత్తు?

ముద్దుకు ఎద్దుకు ద -్ద ఒత్తు.

అన్నకు జొన్నకు ఏ ఒత్తు?

అన్నకు జొన్నకు న -్న ఒత్తు.

కప్పకు చిప్పకు ఏ ఒత్తు?

కప్పకు చిప్పకు ప -్ప ఒత్తు.

డబ్బుకు మబ్బుకు ఏ ఒత్తు?

డబ్బుకు మబ్బుకు బ -్బ ఒత్తు.

కొమ్మకు రెమ్మకు ఏ ఒత్తు?

కొమ్మకు రెమ్మకు మ -్మ ఒత్తు.

అయ్యకు రొయ్యకు ఏ ఒత్తు?

అయ్యకు రొయ్యకు య -్య ఒత్తు.

జెర్రికి పుర్రెకు ఏ ఒత్తు?

జెర్రికి పుర్రెకు ర -్ర ఒత్తు.

చెల్లికి పిల్లికి ఏ ఒత్తు?

చెల్లికి పిల్లికి ల -్ల ఒత్తు.

మువ్వకు గవ్వకు ఏ ఒత్తు?

మువ్వకు గవ్వకు వ -్వ ఒత్తు.

వేళ్ళకు కాళ్ళకు ఏ ఒత్తు?

వేళ్ళకు కాళ్ళకు ళ -్ళ ఒత్తు.

కస్సుకు బుస్సుకు ఏ ఒత్తు?

కస్సుకు బుస్సుకు స -్స ఒత్తు.











బుజ్జి బుజ్జి చిన్నారి

బుజ్జి బుజ్జి చిన్నారి

చూడ చక్కని చిన్నారి

మల్లె మొగ్గలన్ని కోసి

మాలలుగా కట్టింది

అద్దం ముందు నిలబడి

పెద్ద బొట్టు పెట్టింది

గుడికి వెళ్ళి దేవుణ్ణి

భక్తితోన కొలిచింది

లడ్డూలున్న డబ్బా తీసి

అందరికీ ఇచ్చింది

తాతగారు వచ్చారు

బొమ్మలెన్నో తెచ్చారు

బొమ్మలతో పాపాయి

ఆడిపాడి ఆనందించె

చిత్రాలను చూసి క్రింది వాటిని చదవండి.


మొగ్గ


అద్దం


లడ్డూ


అబ్బాయి


నక్క


పిచ్చుక


బొట్టుబిళ్ళ


నత్త


కన్ను


కప్ప

క్రింది పదాలను ఒత్తుల సహాయంతో చదవండి.

క-క్క	గ-గ్గ	చ-చ్చ	జ-జ్జ	ట-ట్ట	డ-డ్డ	త -త్త
మొక్క	అగ్గి	పచ్చ	గుజ్జు	మట్టి	అడ్డం	సుత్తి
రెక్క	గుగ్గిలం	మచ్చ	మజ్జిగ	చెట్టు	ఒడ్డాణం	బత్తాయి
కుక్క	పగ్గం	నిచ్చెన	బజ్జీ	బుట్ట	గడ్డి	పత్తి

ద -ద్ద	న -న్న	ప -ప్ప	బ -బ్బ	మ -మ్మ	ళ -ళ్ళ
ఎద్దు	అన్న	చిప్ప	సబ్బు	బొమ్మ	వెళ్ళు
మద్దెల	వెన్న	రెప్ప	దిబ్బ	అమ్మ	నీళ్ళు
ప్రొద్దు	జొన్న	మొప్ప	మబ్బు	కొమ్మ	గొళ్ళెము



చేసి అభ్యసిద్దాం

1. వ్యతిరేక పదాలను జతపరచండి.

1) చిన్న	×	వచ్చి
2) ముందు	×	పెద్ద
3) వెళ్లి	×	అమ్మాయి
4) అబ్బాయి	×	వెనుక

2. గేయంలోని ఒత్తు పదాలను రాయండి.



3. క్రింది అక్షరాలను కలుపుతూ పదాలను చదివి రాయండి.



4. కింది పదాలకు సరైన చోట ఒత్తులు చేర్చి రాయండి.

పుచకాయ		వెనెల	
దానిమపండు		గడపార	
ముగుపిండి		కళు	
సజలు		చదిమూట	

5. చిత్రాలను చూసి పదాలను రాయండి.

అమ్మ 

 పుడక

కలువ 

 గూడు

రూపాయి 

 గిలక

చదవండి



చెట్టు

కొబ్బరి చెట్టు

పొడవైన కొబ్బరి చెట్టు

నింగినంటే పొడవైన కొబ్బరి చెట్టు

క్రింది పదాలను చదివి చిత్రంలో వృత్తం గీసి గుర్తించండి

నిమ్మచెట్టు, కొబ్బరి చెట్టు, పూలసజ్జ, లడ్డు, నత్త, కుక్క, పుచ్చ తీగ



ఒక పదాన్ని మార్చి రాయండి.

నాన్నతో సంతకు వెళ్లాను.

దానిమ్మ పండ్లు కొన్నాను.

అక్కకు కొన్ని ఇచ్చాను.

_____

_____

_____

భాషను గురించి తెలుసుకుందాం!

వచనాలు:-

వచనాలు రెండు రకాలు 1. ఏకవచనం
2. బహువచనం

1. ఏకవచనం:-ఏకవచనం అంటే ఒక వస్తువు, వ్యక్తి లేదా ప్రదేశాన్ని గురించి తెలియజేసేది.

   ఉదా:- పుస్తకం, చిలుక, చెట్టు

2. బహువచనం:- బహువచనం అంటే రెండు లేదా అంతకంటే ఎక్కువ వాటిని గురించి తెలియజేసేది.

   ఉదా:- పుస్తకాలు, చిలుకలు, చెట్లు

ఉచ్చరిద్దాం అభ్యసిద్దాం.



గాదెలోన కందిపప్పు
గాది కింద పందికొక్కు

బుజ్జిగాడు బజ్జీలు తిని
బుజ్జిగా బజ్జున్నాడు

సృజనాత్మక సమయం

- గేయాన్ని ఒక్కొక్క జట్టు ఒక్కొక్క రాగంతో పాడవచ్చు.
- ఒత్తు అక్షరాల సరళ గేయాలను పాటగా పాడవచ్చు.



నేను నేర్చినవి



అ. గేయాన్ని కొత్త రాగంతో పాడగలను. ☐ ☆☆☆

ఆ. గేయాన్ని చదవగలను. ☐ ☆☆☆

ఇ. ఒత్తు అక్షరాలను గుర్తించి రాయగలను. ☐ ☆☆☆

2. దిక్కులు

మానస తన తల్లిదండ్రులు మరియు నానమ్మ, తాతయ్యలతో ఒక కుగ్రామంలో నివసిస్తుంది. మరుసటి రోజు ఆదివారం కాబట్టి తాతయ్య, మానసను తమ పొలానికి తీసుకు వెళ్తానని చెప్పారు. మరుసటి రోజు మానస ఉదయం 7 గంటలైనా నిద్ర లేవక పోయేసరికి తాతగారు ఆమెను నిద్రలేపడానికి వెళ్లారు. వారిద్దరి మధ్య జరిగిన సంభాషణను తెలుసుకుందామా?






మానస! ముందుగా దిక్కులంటే ఏంటో నీకు చెప్తాను.
చెప్పండి తాతయ్య, నాకు చాలా కుతూహలంగా ఉంది.


మనం ఉండే చోటు మరియు మన బంధువులు వెళ్ళాల్సిన చోటును తెలుసుకోవడానికి దిక్కులు ఉపయోగపడతాయి.
అవేంటో నాకు చెప్పండి తాతయ్య.


దిక్కులు మొత్తం నాలుగు. అవి తూర్పు, పడమర, ఉత్తరం, దక్షిణం.
వాటిని ఎలా గుర్తించడం తాతయ్య?

చాలా సులభం. సూర్యోదయ సమయంలో సూర్యునికి ఎదురుగా నిలబడితే అదే తూర్పు దిక్కు. నీ వెనుక ఉండేది పడమర దిక్కు. నీ ఎడమ చేయి ప్రక్క ఉండేది ఉత్తరం. నీ కుడి చేయి ప్రక్క ఉండేది దక్షిణం.






రెండు దిక్కులకు మధ్య ఉన్న ప్రదేశాన్ని మూల అంటాం మానస.
అవి ఆగ్నేయం, వాయవ్యం, నైరుతి ,ఈశాన్యం.


సరే తాతయ్య ధన్యవాదాలు. ఈ రోజు
నేనొక కొత్త విషయాన్ని నేర్చుకున్నాను.
ఈ విషయాలను మా మిత్రులతో కూడా
పంచుకుంటాను.

చేసి అభ్యసిద్దాం

1. కింది పదాలను చదివి వాటిని తగిన అర్థాలతో జతపరచండి.

1) కుగ్రామం	–	మాట్లాడడం
2) దిక్కు	–	స్నేహితులు
3) మిత్రులు	–	ఉత్సాహం
4) సంభాషణ	–	దిశ
5) కుతూహలం	–	పల్లెటూరు

2. కింది పదాలకు వ్యతిరేక పదాలను కనుగొని రాయండి.

ఎడమ, పాత, తండ్రి, పడమర, వెనుక

1. తల్లి × _____
2. కుడి × _____
3. కొత్త × _____
4. ముందు × _____
5. తూర్పు × _____

3. పాఠంలోని ఒత్తు పదాలను గుర్తించి రాయండి.

1 _____ 6 _____

2 _____ 7 _____

3 _____ 8 _____

4 _____ 9 _____

5 _____ 10 _____

4. చదివి జవాబు రాయండి.

పద పట్టిక

పడమర నైరుతి నాన్న ఆగ్నేయం

తూర్పు దక్షిణం ఈశాన్యం ఉత్తరం

తాత వాయవ్యం అవ్వ అత్త

1. దిక్కులు : _____ , _____ , _____ , _____

2. మూలలు : _____ , _____ , _____ , _____

3. బంధుత్వాలు : _____ , _____ , _____ , _____

5. మాట్లాడుదాం.

దిక్కులు ఎందుకు అవసరం?



6. పాఠ్య సంగ్రహాన్ని చదవండి ; జవాబివ్వండి.

దిక్కులు



♣ మానస తన కుటుంబంతో ఒక కుగ్రామంలో నివసిస్తుంది.

♣ తాతగారు మానసను ఆదివారం పొలానికి తీసుకువెళ్లారు.

♣ తాతగారు మానసకు దిక్కులను, మూలలను తెలియజేశారు.

♣ దిక్కులు నాలుగు: తూర్పు, పడమర ,ఉత్తరం, దక్షిణం.

♣ మూలలు నాలుగు: ఆగ్నేయం, నైరుతి, వాయవ్యం, ఈశాన్యం.

7. సరైన జవాబును ఎన్నుకొని రాయండి.

1. సూర్యుడు ఉదయించు దిక్కు _____ (తూర్పు / పడమర)

2. మూలలు ఎన్ని? _____ (మూడు / నాలుగు)

3. సూర్యుడు అస్తమించు దిక్కు _____ (పడమర / ఉత్తరం)

8. చెప్పింది విని రాయండి.

9. చిత్రాలను చూసి వాటి పేర్లను కింది గళ్ళలో రాయండి.













10. చిత్రానికి తగిన అక్షరాలను వృత్తం గీసి రాయండి.



ప	సి
చే	జు



కి	ల	త
ని	టి	కి



గృ	కి
ను	హం



ట	మ	ర
నె	ల	లి

భాషను గురించి తెలుసుకుందాం!

1. నామవాచకం:- పేర్లను తెలిపే పదాలను నామవాచకం అంటారు. (మనుషులు, పక్షులు, జంతువులు, పండ్లు, వస్తువులు, ఊర్ల పేర్లు మొదలగునవి).

   ఉదా:- లత, రాజు, చెన్నై, పావురం, జింక, గంగ

   ♣ అనిత బాగా పాడుతుంది.

2. సర్వనామం:- నామవాచకానికి బదులుగా వాడబడేది సర్వనామం. (పేర్లకు బదులుగా వాడే పదాలను సర్వనామం అంటారు).

   ఉదా:- అతడు, ఆమె, అవి, ఇవి, వారు, వీరు

   ♣ రాజు పాఠశాలకు వస్తున్నాడు. అతను బాగా చదువుతాడు.

ద్విత్వాక్షరం

ఒక హల్లుకు అదే హల్లు ఒత్తుగా చేరితే దానిని ద్విత్వాక్షరం అంటారు.

ఉదా:- అక్క, లడ్డు, కప్ప

కింది పదాలను చదివి నేర్చుకోండి

వక్క	ఎద్దు	వెన్నెల	పిచ్చుక
సజ్జలు	నెయ్యి	గబ్బిలం	కత్తెర
అద్దం	మొప్పలు	మచ్చ	తొర్ర
రబ్బరు	అమ్మ	బుడ్డి	అల్లం
మొగ్గ	గుగ్గిలం	చిన్నారి	సరస్సు
తట్ట	పొట్టేలు	దువ్వెన	గొళ్ళెం

ఉచ్చరిద్దాం అభ్యసిద్దాం.



గూటిలోని గువ్వ
అవ్వ చేతిలో బువ్వ

బస్తాలో బత్తాయిలు
బస్తాల పక్క బొత్తాయి

సృజనాత్మక సమయం

- భారతదేశపు సరిహద్దులను గురించి నీ మిత్రులతో చర్చించవచ్చు.
- తమ తమ ఇళ్ళల్లో గదులను బట్టి మూలలను మీ జట్టుతో చర్చించవచ్చు.



నేను నేర్చినవి



అ. దిక్కులు, మూలలను వివరంగా చెప్పగలను. ☐ ☆☆☆

ఆ. నామవాచకాన్ని, సర్వనామాన్ని తెలుసుకున్నాను. ☐ ☆☆☆

ఇ. దిత్వాక్షరాలను చదవగలను. ☐ ☆☆☆

మనోరంజిత పుట



ఉల్లి బద్దలతో చిత్రాన్ని రూపొందించండి.





నేను చదువుతాను; రంగులు దిద్దుతాను

కు	ఖు
గు	ఘు
చు	ఛు
జు	ఝు
టు	ఠు
డు	ఢు
ణు	తు
థు	దు
ధు	ను
పు	ఫు
బు	భు
ము	యు
రు	ఱు
లు	ళు
వు	శు
షు	సు
హు	క్షు

కు దు లు ళు ము గు
చు షు పు
టు రు
యు సు హు తు డు వు
శు జు ను బు



శుకము

శు

శుక → శుక

శుకము → శుకము



యువతి

యు

యువ → యువ

యువతి → యువతి



బువ్వ	నురుగు	యువకుడు	తుంటరి
కాలు	మునుగు	గునపం	తుమ్మెద
ముఖం	గులాబి	గుబులు	బుడుగు



నురుగు

సముద్రపు నురుగు

పాల సముద్రపు నురుగు



తుమ్మెద రెక్కలు

నువ్వుల ఉండలు

యువకుల ఆటలు

ముత్యపు చిప్పలు

బుడిబుడి నడకలు









నేను చదువుతాను; రంగులు దిద్దుతాను



దూ నూ మూ పూ టూ
తూ గూ బూ భూ జూ
కూ చూ దూ సూ ధూ

కూ	ఖూ
గూ	ఘూ
చూ	ఛూ
జూ	ఝూ
టూ	ఠూ
డూ	ఢూ
ణూ	తూ
థూ	దూ
ధూ	నూ
పూ	ఫూ
బూ	భూ
మూ	యూ
రూ	లూ
ఱూ	ళూ
వూ	శూ
షూ	సూ
హూ	క్షూ



శూరుడు

శూ

శూరు → శూరు

శూరుడు → శూరుడు

రూపాయి

రూ

రూపా → రూపా

రూపాయి → రూపాయి



శూరుడు	కూడు	చూర్ణము	చూడామణి
సూరీడు	గూడు	తూరుపు	మూర్ఖుడు
సూర్యుడు	జూలు	తూనీగ	మూలిక
సూది	తూటా	చూరు	బూటకం
శూలం	బూర	చూపు	బూరెలు



జూలు

సింహం జూలు

గాండ్రించిన సింహం జూలు



గూటిలోని గువ్వ పిల్ల
తూరుపు సూరీడు
శూరుని శూలం
బూడిదలో పోసిన పన్నీరు
తూనీగల గుంపు









నేనే చేస్తాను

1. చెప్పగా విని రాయండి.

2. చదవండి.



3. చదివి జవాబివ్వండి.

1. చిత్రాన్ని చూసి సరైన పదాన్ని ఎన్నుకొని రాయండి



	మేక	గొర్రె

2. మొదటి అక్షరాన్ని మార్చి కొత్త పదాన్ని రాయండి.

పడవ		చందం	

3. కొత్త పదాలను రూపొందించండి.



అ. _____

ఆ. _____

ఇ. _____

ఈ. _____

4. చిత్రానికి తగిన వాక్యం ఏది? (✓) చేయండి.



అ. అడవిలో ఏనుగు. ☐

ఆ. నీళ్ళు తాగుతున్న ఏనుగు. ☐

ఇ. చెరుకు తోటలో ఏనుగు. ☐

అధ్యాయం
2

3. నాన్నా పులి!



ఒకానొక ఊరిలో
పేద రైతు సాంబయ్య
అతని కొడుకు పాపయ్య
అల్లరి పిలగాడయ్య

మేకల మంద మేతకని
సాంబయ్య కొడుకు తోడ
మేకలన్ని తోలుకొని
గువ్వల గుట్ట కెళ్ళెనంట

పొలంలోన పనియుందని
మేకల చెంత కొడుకునుంచి
పులి వస్తే అరవమంటూ
కర్రనిచ్చి వెళ్ళెనంట





నాన్నను ఆట పట్టిద్దామని
పాపయ్య తలచెనంట
నాన్నా పులంటూ అరవగానే
నాన్న పరిగెత్తి వచ్చెనంట

తమాషాగా పిలిచానని
పిల్లవాడు నవ్వెనంట
అంతలోనే మూడుసార్లు
మళ్ళీ మళ్ళీ పిలిచెనంట





నాన్నేమో బిడ్డ కోసం
ప్రతిసారీ వచ్చెనంట
చివరికేమో కోపంతో
తిట్టుకుంటూ వెళ్ళెనంట

నిజంగానే పులివచ్చె
నాన్ననేమో పిలిచెనంట
కొడుకు పిలుపు కల్లయంటు
సాంబయ్య తలచెనంట

అంతలోనే పులి వచ్చి
మేక నెత్తుకెళ్ళెనంట
పాపయ్య భయంతో
గజగజా వణికెనంట





అబద్దాల వలన మనకు
ఆపదలే కలుగునని
పాపయ్యకు తెలిసెనంట
బుద్ధిగా మెలిగెనంట

చిత్రాలను చూసి కింది వాటిని చదవండి



మర్రిచెట్టు



కోడిపిల్ల



దువ్వెన



బస్సు



పొయ్యి



పక్షి



కళ్ళు



వర్షం

క్రింది పదాలను ఒత్తుల సహాయంతో చదవండి

య-్య	ర-్ర	ల-్ల	ళ-్ళ
నుయ్యి	జెర్రి	పిల్లి	కళ్ళు
కొయ్య	కర్ర	బల్లి	పళ్ళు
బియ్యం	గొర్రె	చిల్లర	గొళ్ళెం
అయ్యగారు	బర్రె పాలు	కన్నతల్లి	బొట్టుబిళ్ళ
రొయ్య	మర్రి	హరివిల్లు	పళ్ళెం

వ-్వ	స-్స	శ-్శ	ష-్ష
అవ్వ	కస్సు	విమర్శ	వర్షం
బువ్వ	బస్సు	నిశ్శబ్దం	హర్షుడు
నువ్వులు	లెస్స	కార్యదర్శి	మహర్షి
రవ్వ లడ్డు	యశస్సు	ఆదర్శం	శీర్షిక
చిరునవ్వు	తేజస్సు	స్పర్శ	కర్షకుడు

చేసి అభ్యసిద్దాం

1. గేయ కథలోని ఒత్తు పదాలను గుర్తించి రాయండి.



2. ఈ కింది పదాలను చదివి వాటికి తగిన అర్థాలతో జతపరచండి.

1. మంద	–	చేను
2. పొలం	–	వ్యవసాయదారుడు
3. తలపు	–	సమూహం
4. రైతు	–	ఆలోచన

3. కింది పదాలకు వ్యతిరేక పదాలను గుర్తించి రాయండి

నిజం, లాభం, ధైర్యం, శాంతం, ధనిక, మొదలు

1. భయం × _____
2. కోపం × _____
3. నష్టం × _____
4. అబద్దం × _____
5. చివర × _____
6. పేద × _____

4. చిత్రాలకు బదులు పదం ఉంచి వాక్యాలు రాసి చదవండి

1. ఎర్ర  వచ్చింది. _____.

2.  పాలు తెల్లన. _____.

3.  పిల్ల వస్తుంది. _____.

4.  చల్లగా ఉంటుంది. _____.

5.  చాలా చిన్నవి. _____.

5. మాట్లాడుదాం.

అబద్దాల వలన కలుగు పరిణామాలు



6. చదివి జవాబు రాయండి.

పద పట్టిక

పేద	మంద	పొలం	పాపయ్య	బుద్ధి
గువ్వల గుట్ట	పరిగెత్తి	బిడ్డ కోసం	భయం	అబద్ధాలు
తమాషా	పులి	గజగజా	సాంబయ్య	కొడుకు

1. సాంబయ్య _____ రైతు.
2. సాంబయ్య మేకలను తోలుకొని _____ గుట్టకు వెళ్ళెను.
3. సాంబయ్య కొడుకు పేరు _____.

అన్ని పదాలను వేగంగా చదివాను 

7. పాఠ్య సంగ్రహాన్ని చదవండి ; జవాబివ్వండి.

♣ సాంబయ్య, పాపయ్య మేకల మేతకని గువ్వల గుట్టకు వెళ్లారు.

♣ పులి వస్తే అరవమని సాంబయ్య పొలానికి వెళ్ళాడు.



♣ నాన్నను ఆట పట్టించడానికి నాన్నా పులంటూ మూడుసార్లు అరిచాడు.

♣ కొడుకు చేసిన పనికి సాంబయ్య కోపంతో తిట్టుకుంటూ వెళ్లాడు.

♣ మేకను పులి తీసుకువెళ్లడం చూసి పాపయ్య గజగజా వణికాడు.

♣ అబద్ధం వలన ఆపదలే కలుగుతాయని పాపయ్య గ్రహించాడు.

1. పాపయ్య ఏమని అరచెను?

పులి ☐ మేక ☐

2. సాంబయ్య పని కోసం _____ కు వెళ్ళెను.

3. _____ వలన మనకు నష్టం జరుగును.

8. చెప్పింది విని రాయండి.

9. వాక్యానికి తగిన చిత్రాన్ని (✓) చేయండి.

పాలు ఇచ్చు జంతువు



☐



☐



☐

10. ఒక పదాన్ని మార్చి రాయండి.

మామయ్య వచ్చారు

బొమ్మలెన్నో తెచ్చారు

ఆనందాన్ని ఇచ్చారు

_____

_____

_____

11. గేయాన్ని చదివి ఆనందించండి.

తాతయ్య



12. చుక్కలను కలిపి రంగు వేయండి.



భాషను గురించి తెలుసుకుందాం!

బిందువు (•)

కింది వాక్యాలను గమనించండి.

1. నేను రేపు బడికి వెళతాను.

2. అమ్మ వంట చేసింది.

పై వాక్యాల చివర చుక్క (.) ఉంది. ఇలాంటి చుక్కను "**బిందువు**" అని అంటారు. ఈ బిందువునే "**పుల్‌స్టాప్**" అని ఆంగ్లంలో అంటారు. బిందువంటే వాక్యం అక్కడికి పూర్తి అయిందని అర్థం.

ఉచ్చరిద్దాం అభ్యసిద్దాం.



జలజల జలపాతం
సెలసెల సెలయేరు
చిరుచిరు చిరుగాలి
గలగల గోదారి

సృజనాత్మక సమయం

- నాన్నా పులి! గేయ కథ ద్వారా నీవు తెలుసుకున్న నీతిని మిత్రులతో పంచుకోవచ్చు.
- తాతయ్య గేయాన్ని ఒక్కొక్క జట్టు ఒక్కొక్క రాగంతో అభినయిస్తూ పాడవచ్చు.



నేను నేర్చినవి



అ. గేయ కథను చదివి అర్థం చేసుకోగలను. ☐ ☆☆☆

ఆ. తాతయ్య గేయాన్ని రాగంతో పాడగలను ☐ ☆☆☆

ఇ. కొత్తగా నేర్చుకున్న ఒత్తు పదాలను చదవగలను ☐ ☆☆☆

4. కొంగ -ఎండ్రకాయ

పూర్వం ఒకానొక చెరువులో చేపలు, కప్పలు మరియు ఒక ఎండ్రకాయ కలిసి జీవిస్తూండేవి. అదే చెరువు గట్టున నివసించే ఒక ముసలి కొంగకు చేపలను వేటాడడం కష్టమై వాటిని తినడానికి ఒక కపటోపాయాన్ని పన్నింది. ఆ కపటోపాయం నుండి ఒక ఎండ్రకాయ ఎలా తప్పించుకుందో తెలుసుకుందామా...






అవునా ! ఏమిటా
దుష్ట వార్త?
ఈ చెరువు వారం రోజుల్లో
ఎండిపోతుందని కొంతమంది
గ్రామస్థులు మాట్లాడుతుండగా విన్నాను.


ఆపదలో ఆదుకోవడం ధర్మం...
మీకెలా సహాయపడడం...
బకరాజా ! నువ్వు చెప్పిందంతా
ఆలకించాం. ఎలాగైనా ఈ విపత్తు
నుండి మమ్మల్ని నువ్వే కాపాడాలి.


మమ్మల్ని సమృద్ధిగా నీళ్ళు
ఉన్న జలాశయానికి
తీసుకువెళ్తే చాలు.
సరే...నేను మిమ్మల్ని
ఒక్కొక్కరిగా పక్కనే ఉన్న
జలాశయానికి చేరుస్తాను.


ఆహా! రోజుకు ఒక
చేప చొప్పున చేపలని
ఈ బండ మీద ఆరగిస్తాను.
కొంగను నమ్మి మోసపోయాం కదా...


ఏం మిత్రమా...
దిగులుగా ఉన్నావు?
బకరాజా ! నేను
ఒంటరినైపోయాను. నన్ను
కూడా నా మిత్రుల దగ్గరకు చేర్చు.


అరే ! ఈ బండ అంతా చేపల ఎముకలతో నిండిపోయింది.
ఇదా కొంగ పన్నాగం... దీనికి శిక్ష పడాల్సిందే.
నేను ఎప్పుడూ పీత మాంసం రుచి ఎరుగను.
ఎలాగైనా దీనిని ఆరగించాలి.



నీతి: ఎంతటి అపాయాన్నైనా ఉపాయంతో దాటవచ్చు.

చర్చించి జవాబివ్వండి.

ఈ కథలోని పీత పరిస్థితి మీ కెదురైతే ఎలా స్పందిస్తారో మీ మాటల్లో రాయండి.

చేసి అభ్యసిద్దాం

1. అర్థాలను కనుగొని రాయండి.

ప్రమాదం, కొంగ, చెడ్డవార్త
గ్రామంలో నివసించేవారు, తినడం

1. బకం = _____
2. గ్రామస్థులు = _____
3. ఆరగించడం = _____
4. విపత్తు = _____
5. దుష్టవార్త = _____

2. వ్యతిరేక పదాలను జతపరచండి

1. మిత్రుడు	×	సంతోషం
2. ధర్మం	×	అపాయం
3. దిగులు	×	కొరత
4. సమృద్ధి	×	అధర్మం
5. ఉపాయం	×	శత్రువు

3. పాఠంలో నచ్చిన వాక్యాన్ని గీత గీసి రాయండి.

నాకు నచ్చిన వాక్యం _____.

4. మాట్లాడుదాం.

అపాయాన్ని ఉపాయంతో తప్పించుకోవడం ఎలా?



5. చదివి జవాబు రాయండి.

పద పట్టిక

చేప	విపత్తు	సమృద్ధి	ఆదుకోవడం
గట్టు	మేము	ఆకాశం	ధన్యవాదాలు
చోటు	దిగులు	బకరాజు	ఆరగించడం
పీత	ధర్మం	పన్నాగం	జలాశయం
వారం	చెరువు	డెక్కలు	ఆలకించడం

1 ద్విత్వాక్షర పదాలు _____, _____, _____.

2 'ఆ' తో మొదలయ్యే పదాలు _____, _____, _____.

3 నాకు నచ్చిన పదాలు _____, _____, _____.

4 రెండక్షరాల పదాలు _____, _____, _____.

అన్ని పదాలను త్వరగా చదివాను



6. చెప్పగా విని రాయండి.

7. పాఠ్య సారాంశం చదవండి: జవాబివ్వండి.

- ఒక చెరువులో చేపలు, కప్పలు మరియు ఎండ్రకాయ జీవిస్తూండేవి.
- ముసలి కొంగ కపటోపాయాన్ని పన్నింది.
- గ్రామస్థుల మాటలను ఎండ్రకాయకు చెప్పింది.
- కొంగ మాటలు విన్న చేపలు సహాయాన్ని కోరాయి.
- చేపలు ఒక్కొక్కటిగా కొంగకు ఆహారమయ్యాయి.



- కొంగ మోసాన్ని గ్రహించిన పీత తన డెక్కలతో దానిని చంపేసింది.

గుర్తించండి సరి (✓) తప్పు (✗).

1. సముద్రతీరంలో ముసలి కొంగ నివసించేది. ☐
2. చేపలు కొంగ సహాయాన్ని కోరాయి. ☐
3. కొంగ మోసాన్ని ఎండ్రకాయ గ్రహించింది. ☐
4. కొంగ చేపలను తినలేదు. ☐

8. ప్రశ్నలకు జవాబులివ్వండి.

1. కపాటోపాయాన్ని పన్నింది ఎవరు?

_____.

2. కొంగను సహాయం కోరింది ఎవరు?

_____.

3. కొంగ చేపలను ఎక్కడ ఆరగించింది?

_____.

4. కొంగ మోసాన్ని గ్రహించినది ఎవరు?

_____.

భాషను గురించి తెలుసుకుందాం

"స్వల్ప విరామ చిహ్నం"

కింది వాక్యాన్ని చదవండి

ఊదా: జింక, కాకి, ఎలుక మరియు తాబేలు మంచి స్నేహితులు

(,) ఈ చిహ్నం ఎక్కడ ఉందో గమనించండి. దీనిని "స్వల్ప విరామ చిహ్నం" అని అంటారు.

మనం మాట్లాడేటప్పుడు స్వల్పంగా విరామం ఇచ్చే చోట **(,)** స్వల్ప విరామ చిహ్నంతో గుర్తిస్తాం. దీన్ని ఆంగ్లంలో కామా **(,)** అని అంటారు.

సంయుక్తాక్షరం

ఒక హల్లుకు అదే హల్లు కాకుండా వేరొక హల్లు యొక్క ఒత్తు చేరితే దానిని సంయుక్తాక్షరం అంటారు.

ఉదా:- అద్రి, అక్షరం, ఆశ్చర్యం, మర్కటం, పద్యం

కింది పదాలను చదివి నేర్చుకోండి

ఉర్వి	అర్హత	ఇంద్రుడు	మల్లికార్జునుడు
ధర్మం	ఉత్సవం	కర్పూరం	అద్భుతం
పెండ్లి	అష్టమి	మర్కటం	సంధ్యాకాలం
దుర్గం	పుస్తకం	రత్నాకరుడు	కృష్ణదేవరాయలు
రాట్నం	పొట్లకాయ	హర్షుడు	అష్టసిద్ధులు

ఉచ్చరిద్దాం అభ్యసిద్దాం.



పెద్దల మాట చద్ది మూట
అడుసు తొక్కనేల కాలు కడగనేల

పోరునష్టం - పొందు లాభం
ఎంత చెట్టుకు అంతగాలి

సృజనాత్మక సమయం

- ఈ కథను నాటిక రూపంలో ప్రదర్శించవచ్చు.
- కథలోని ముగింపును మార్చి చెప్పవచ్చు.



నేను నేర్చినవి



అ. పదాలను చెప్పగా విని రాయగలను. ☐ ☆☆☆

ఆ. సంయుక్తాక్షర పదాలను గుర్తించి రాయగలను. ☐ ☆☆☆

ఇ. కథలోని నీతిని గ్రహించాను. ☐ ☆☆☆

మనోరంజిత పుట



ఆకులతో ఆకారాలను రూపొందించండి





నేను చదువుతాను; రంగులు వేస్తాను

కె	పె	టె	మె	డె	చె
వె	నె	యె	జె	హె	లె
దె	గె	మె	సె	రె	తె



క	ఖ
గ	ఘ
చ	ఛ
జ	ఝ
ట	ఠ
డ	ఢ
ణ	త
థ	ద
ధ	న
ప	ఫ
బ	భ
మ	య
ర	ఱ
ల	ళ
వ	శ
ష	స
హ	క్ష

కెరటం

కె

కెర → కెర

కెరటం → కెరటం



పెరుగు

పె

పెరు → పెరు

పెరుగు → పెరుగు



జెండా గెలుపు పెటపెట లెక్క మెలిక చెంప తెలుపు

సెలయేరు నెమ్మది రెమ్మ దెప్పడం మెలకువ నెమరు

చెల్లు వెల్లువ నెమలి నెలవు మెట్టు మెరుపు డెందం

చెరువు తెప్ప తెగువ రెల్లుపొద రెండు



జెండా

జాతీయ జెండా

మువ్వన్నెల జాతీయ జెండా



మెరుపుల మెలికలు

సెలయేటి నీరు

గెలుపుల నెలవు

చెల్లుకు చెల్లు



నేను చదువుతాను; రంగులు వేస్తాను



కే	మే	లే	వే	సే	హే
షే	నే	రే	యే	గే	శే
చే	దే	పే	తే	మే	టే



నేరేడు

బీ
నే రే → నేరే
నేరే డు → నేరేడు

పేటిక

పే
పే టి → పేటిక
పేటి క → పేటిక

మేకు	కేలు	నేరేడు	మేధావి	హేలాపురి	మేలు
రేగు	దేశం	చేట	సేనాపతి	వేట	వేకువ
సేన	నేత	పేట	గేదె	టేకు	మేడ	మేత
దేహం	శేరు	మేక	హేళన	చేలు	తేనె





వేట
పులి వేట
చిరుత పులి వేట



మేత మేసిన మేక
వేమన చెప్పిన నీతి
తేనె పూసిన కత్తి
వేటగాడు వేసిన బాణం



నేనే చేస్తాను

1. చెప్పగా విని రాయండి.



మేము
విచారం
పిలగాడు
శాస్తి

దగ్గర
అబద్ధాలు
బండ
చేపలు

అరవడం
కష్టం
కొడుకు
వెనువెంట

మేకలు
నాన్న
భయం
ఆట

భుజించడం
కపటోపాయం
ఎండిపోవడం
మూడురోజులు

ఊరు
అల్లరి
నవ్వడం
పిలవడం

2. చదివి జవాబులు ఇవ్వండి.

1. పదాన్ని రూపొందించండి.

రం పా వు _____

2. చిత్రానికి తగిన వాక్యాన్ని (✓) చేయండి.



1. జింకలు పరిగెత్తుచుండెను ☐
2. జింకలు మేత మేయుచుండెను ☐
3. జింకలు నిద్రించుచుండెను ☐

3. చదివి జవాబు ఇవ్వండి.

కాకి రంగు నల్లన
కావు కావు మనుచును
తోటివారిని పిలుచును
కలిసి ఆరగించును

1. కాకి రంగు _____ (తెల్లన / నల్లన)
2. కాకి తన తోటివారిని ఎలా పిలుస్తుంది?

కావు కావు ☐ కీకీ ☐

తెలుసుకుందాం

కవిత్రయం – పరిచయం



నన్నయ్య

11 వ శతాబ్దానికి చెందినవాడు.

రాజరాజ నరేంద్రుని ఆస్థాన కవి.

ఆదికవి, వాగనుశాసనుడు బిరుదులు.

తిక్కన

13 వ శతాబ్దానికి చెందినవాడు.

మనుమసిద్ధి ఆస్థానకవి.

కవి బ్రహ్మ, ఉభయకవి మిత్రుడు బిరుదులు.





ఎర్రన

14 వ శతాబ్దానికి చెందినవాడు.

ప్రోలయ వేమారెడ్డి ఆస్థానకవి.

శంభుదాసుడు , ప్రబంధ పరమేశ్వరుడు బిరుదులు

నేనే చేయగలను

బుజ్జి	మానస	ఆనందం
మాలలు	బొట్టు	ఉదయం
చిన్నారి	సూర్యుడు	భక్తి
మల్లెలు	బొమ్మలు	తాతయ్య
అద్దం	దిక్కులు	గుడి

కుతూహలం	పడమర	వాయవ్యం
పదం	సులభం	రెండు
ఆదివారం	ఉత్తరం	నైరుతి
తూర్పు	ఆగ్నేయం	ఈశాన్యం
నాన్నమ్మ	దక్షిణం	ప్రదేశం

సమయం	ధన్యవాదాలు	ఆలకించడం
కుడి	సంభాషణ	జలాశయం
ఎడమ	చేపలు	ఎండిపోవడం
మూలలు	కప్పలు	పన్నాగం
విషయం	కొంగ	బకరాజు



చోటు
శిక్ష
పీత
ఆకాశం
డెక్కలు

ఆహారం
ఎండ్రకాయ
ఆదుకోవడం
చెరువు
వేటాడడం



గుణింతాలు

◌	◌ా	◌ి	◌ీ	◌ు	◌ూ	◌ృ	◌ౄ
క	కా	కి	కీ	కు	కూ	కృ	కౄ
ఖ	ఖా	ఖి	ఖీ	ఖు	ఖూ	ఖృ	ఖౄ
గ	గా	గి	గీ	గు	గూ	గృ	గౄ
ఘ	ఘా	ఘి	ఘీ	ఘు	ఘూ	ఘృ	ఘౄ
చ	చా	చి	చీ	చు	చూ	చృ	చౄ
ఛ	ఛా	ఛి	ఛీ	ఛు	ఛూ	ఛృ	ఛౄ
జ	జా	జి	జీ	జు	జూ	జృ	జౄ
ఝ	ఝా	ఝి	ఝీ	ఝు	ఝూ	ఝృ	ఝౄ
ట	టా	టి	టీ	టు	టూ	టృ	టౄ
ఠ	ఠా	ఠి	ఠీ	ఠు	ఠూ	ఠృ	ఠౄ
డ	డా	డి	డీ	డు	డూ	డృ	డౄ
ఢ	ఢా	ఢి	ఢీ	ఢు	ఢూ	ఢృ	ఢౄ
ణ	ణా	ణి	ణీ	ణు	ణూ	ణృ	ణౄ
త	తా	తి	తీ	తు	తూ	తృ	తౄ
థ	థా	థి	థీ	థు	థూ	థృ	థౄ
ద	దా	ది	దీ	దు	దూ	దృ	దౄ
ధ	ధా	ధి	ధీ	ధు	ధూ	ధృ	ధౄ
న	నా	ని	నీ	ను	నూ	నృ	నౄ
ప	పా	పి	పీ	పు	పూ	పృ	పౄ
ఫ	ఫా	ఫి	ఫీ	ఫు	ఫూ	ఫృ	ఫౄ
బ	బా	బి	బీ	బు	బూ	బృ	బౄ
భ	భా	భి	భీ	భు	భూ	భృ	భౄ
మ	మా	మి	మీ	ము	మూ	మృ	మౄ
య	యా	యి	యీ	యు	యూ	యృ	యౄ
ర	రా	రి	రీ	రు	రూ	రృ	రౄ
ఱ	ఱా	ఱి	ఱీ	ఱు	ఱూ	ఱృ	ఱౄ
ల	లా	లి	లీ	లు	లూ	లృ	లౄ
ళ	ళా	ళి	ళీ	ళు	ళూ	ళృ	ళౄ
వ	వా	వి	వీ	వు	వూ	వృ	వౄ
శ	శా	శి	శీ	శు	శూ	శృ	శౄ
ష	షా	షి	షీ	షు	షూ	షృ	షౄ
స	సా	సి	సీ	సు	సూ	సృ	సౄ
హ	హా	హి	హీ	హు	హూ	హృ	హౄ
క్ష	క్షా	క్షి	క్షీ	క్షు	క్షూ	క్షృ	క్షౄ

గుణింతాలు

ృ	ు	్ర	ా	ో	ౌ	ం	ః
కృ	కు	క్ర	కా	కో	కౌ	కం	కః
ఖృ	ఖు	ఖ్ర	ఖా	ఖో	ఖౌ	ఖం	ఖః
గృ	గు	గ్ర	గా	గో	గౌ	గం	గః
ఘృ	ఘు	ఘ్ర	ఘా	ఘో	ఘౌ	ఘం	ఘః
చృ	చు	చ్ర	చా	చో	చౌ	చం	చః
ఛృ	ఛు	ఛ్ర	ఛా	ఛో	ఛౌ	ఛం	ఛః
జృ	జు	జ్ర	జా	జో	జౌ	జం	జః
ఝృ	ఝు	ఝ్ర	ఝా	ఝో	ఝౌ	ఝం	ఝః
టృ	టు	ట్ర	టా	టో	టౌ	టం	టః
ఠృ	ఠు	ఠ్ర	ఠా	ఠో	ఠౌ	ఠం	ఠః
డృ	డు	డ్ర	డా	డో	డౌ	డం	డః
ఢృ	ఢు	ఢ్ర	ఢా	ఢో	ఢౌ	ఢం	ఢః
ణృ	ణు	ణ్ర	ణా	ణో	ణౌ	ణం	ణః
తృ	తు	త్ర	తా	తో	తౌ	తం	తః
థృ	థు	థ్ర	థా	థో	థౌ	థం	థః
దృ	దు	ద్ర	దా	దో	దౌ	దం	దః
ధృ	ధు	ధ్ర	ధా	ధో	ధౌ	ధం	ధః
నృ	ను	న్ర	నా	నో	నౌ	నం	నః
పృ	పు	ప్ర	పా	పో	పౌ	పం	పః
ఫృ	ఫు	ఫ్ర	ఫా	ఫో	ఫౌ	ఫం	ఫః
బృ	బు	బ్ర	బా	బో	బౌ	బం	బః
భృ	భు	భ్ర	భా	భో	భౌ	భం	భః
మృ	ము	మ్ర	మా	మో	మౌ	మం	మః
యృ	యు	య్ర	యా	యో	యౌ	యం	యః
రృ	రు	ర్ర	రా	రో	రౌ	రం	రః
ఱృ	ఱు	ఱ్ర	ఱా	ఱో	ఱౌ	అం	అః
లృ	లు	ల్ర	లా	లో	లౌ	లం	లః
ళృ	ళు	ళ్ర	ళా	ళో	ళౌ	ళం	ళః
వృ	వు	వ్ర	వా	వో	వౌ	వం	వః
శృ	శు	శ్ర	శా	శో	శౌ	శం	శః
షృ	షు	ష్ర	షా	షో	షౌ	షం	షః
సృ	సు	స్ర	సా	సో	సౌ	సం	సః
హృ	హు	హ్ర	హా	హో	హౌ	హం	హః
క్షృ	క్షు	క్ష్ర	క్షా	క్షో	క్షౌ	క్షం	క్షః

Standard 2 - Telugu Reader - Term-II
Textbook Development Team

Subject Experts and Reviewers

Dr. T. Rajeswari, HOD,
Department of Telugu,
Bharathi women's college
Chennai-108.

Dr. M. Murali,
Associate Professor of Telugu,
Presidency college
Chennai-05.

Coordinator

Dr. T. Jayagandhi
Senior Lecturer,
SCERT, Chennai-6.

List of Authors

Dr. P. Bhavani, PG Asst,
KTCT Girls Hr. Sec. School, Sowcarpet,
Chennai.

Dr. G.Vasundara, PG Asst,
SKPD Boys Hr. Sec. School, Sowcarpet,
Chennai.

M. Sukanya, BT Asst
GHS, Kottambedu, Poonamallee block,
Tiruvallur District.

Balaiah, SGT
PUPS, Doddabelur, Kelamangalam,
Krishnagiri District.

B. Lakshmi Devi Amma, SG Asst
KTCT Aided Primary School, Sowcarpet,
Chennai.

Art and Design Team

M. Amalraj,
Layout Co-ordinator
B.T. Asst., SCERT, Chennai.

S. Santhosh Kumar, Designer

E.J. Karunakaran, Designer

Illustration

Veeravel Murugan. K (Drawing Teacher)
Govt ADW Hr. Sec. School.
Vandurayanpattu

D. Durai (Drawing Teacher)
PUMS. Parivakkm, Poonamallee

Wrapper Design

Kathir Arumugam

This book has been printed on 80 G.S.M.
Elegant Maplitho paper.

Printed by offset at: